01ATP20_01ATP20.qxd 20-07-2023 PM 11:06 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 21 జూలై 2023 పేజీలు : 04

హిందూపురానికి ఇక సెలవు..!!

- కలకలం రేపిన ఇక్బాల్ ఆడియో సందేశం - షాక్‌లో ఎంఎల్‌సి వర్గీయులు

హిందూపురం, జూలై 20 ప్రభాతవార్త

కొన్ని రోజుల క్రితం హిందూపురం వైసిపి ఇన్‌చార్జ్ బాధ్యతలు కోల్పోయిన ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్ హైదరాబాద్ నుండి గురువారం సాయంత్రం విడుదల చేసిన వాట్సాప్ ఆడియో సందేశం తీవ్ర కలకలం రేపింది. తాను వేరే బాధ్యతలు నిర్వహించాల్సి వున్నందున హిందూపురంకు ఇక రాలేని పరిస్థితి వుందని చెప్పారు. పార్టీ కోసం పనిచేయండి..వైఎస్ఆర్ కుటుంబసభ్యుల సహకారం మరువలేనిదని శతకోటి వందనాలు..హిందూపురం ప్రజలకు నమస్కారాలు..ఇక సెలవు అని తన సందేశాన్ని ముగించారు. తమ పార్టీ గ్రూపుల్లో ఎంఎల్‌సి ఈ మెసేజ్‌ను పోస్టు చేశారు. ఇది విన్న హిందూపురం ప్రాంతంలోని ఆయన వర్గీయులు షాక్‌కు గురై వెంటనే ఫోన్ చేయడంతో ఆ మెసేజ్‌ను ఎంఎల్‌సి డిలీట్ చేసినట్లు చెబుతున్నారు. కాగా ఈ సందేశం ఎంఎల్‌సి మద్దతుదారుల్లో తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేయగా వారి వ్యతిరేక వర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఎంఎల్‌సి తన అభిప్రాయాన్ని మార్చుకుని మరలా హిందూపురంకు వచ్చి తమతో పాటు కలిసి వుండేలా చేసేందుకు ఆయన మద్దతుదారులు తీవ్రంగా కృషి చేస్తున్నారన్నారు.

తప్పుడు పత్రంతో తప్పని తిప్పలు..!

- స.హ.చట్టంతో లొసుగులు బట్టబయలు..!

- యాడికిలో పంచాయతీ కార్యదర్శుల 'పంచాయితీ'..!

యాడికి ఎంపీడీవో కార్యాలయంలో సాగిన విచారణ(పాత చిత్రం)

తాడిపత్రి, జులై 20,ప్రభాతవార్త:

యాడికి మండలంలో నాలుగు పంచాయతీలకు కార్యదర్శిగా విధులు నిర్వహించిన ఓ పంచాయతీ కార్యదర్శి మంజూరు చేసిన తప్పుడు ధృవపత్రం అతనితో పాటు మరెందరో కార్యదర్శుల మెడకు చుట్టుకునే పరిస్థితులు కనిపిస్తున్నాయి. యాడికి, రాయలచెరువు, తూట్రాళ్లపల్లి, వెంగన్నపల్లి పంచాయతీలకు కార్యదర్శిగా విధులు నిర్వహించిన శివకేశవరెడ్డి తూట్రాళ్లపల్లికి చెందిన ఓ మహిళకు 2019లో ఆస్తిధృవీకరణ పత్రం మంజూరు చేసిన విషయంపై వివాదం చెలరేగడంతో సుదీర్ఘ విచారణకు దారితీసింది. చివరికి ఆయన సస్పెన్షన్‌కు గురికావాల్సి వచ్చింది. వివరాల్లోకి వెళితే..తూట్రాళ్లపల్లి పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన తర్వాత కూడా అదే గ్రామానికి చెందిన నాగలక్ష్మమ్మ అనే మహిళ ఇంటికి సంబంధించి ఆస్తి పత్రం(ప్రాపర్టీ సర్టిఫికెట్) మంజూరు చేశాడు. ఈ ధృవపత్రం ఆధారంగా ఆమె న్యాయస్థానంలో వ్యాజ్యం దాఖలు చేయడంతో తనకు ఆర్థికంగా, మానసికంగా నష్టంవాటిల్లిందని బాధితుడు వెంకట నాగిరెడ్డి న్యాయం కోరుతూ పంచాయతీ ఉన్నతాధికారులను, లోకాయుక్తను ఆశ్రయించాడు. దీనిపై స్పందించిన పంచాయతీ ఉన్నతాధికారులు యాడికి ఎంపీడీవో కార్యాలయంలో విచారణ చేపట్టారు. పంచాయతీ కార్యదర్శి శివకేశవరెడ్డి, బాధితుడు వెంకటనాగిరెడ్డిల సమక్ష్యంలోనే పంచాయతీ అధికారులు విచారణ చేపట్టడం, వీరి ఇరువురి మధ్య తీవ్రవాగ్వాదం చోటు చేసుకోవడం అప్పట్లో మండల వ్యాప్తంగా చర్చకు దారితీసింది. దీన్ని ప్రయివేటు పంచాయితీ చేసే దిశగా అధికారులు అడుగులు వేసినట్లు అప్పట్లో విమర్శలు వ్యక్తమయ్యాయి. వీరిద్దరి మధ్య సయోధ్య కుదర్చడానికి అధికార పార్టీకి చెందిన ఇద్దరు నాయకులు కూడా పావులు కదపడం, విఫలమవడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. బాధితుడు తనకు న్యాయం చేసే వరకు విశ్రమించేది లేదని, తనకు జరిగిన నష్టానికి సంబంధిత అధికారిని శిక్షించాల్సిందేనని పట్టు పట్టి లోకాయుక్తను ఆశ్రయించాడు. లోకాయుక్త నుంచి ఒత్తిడి ఎదురవడంతో విధిలేని పరిస్థితిలో పంచాయతీ ఉన్నతాధికారులు పకడ్బంధీగా విచారణ నిర్వహించి ప్రస్తుతం రొద్దం మండలంలోని కొగిర పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న శివకేశరెడ్డిని సస్పెండ్ చేయడం గమనార్హం. ఈ సస్పెన్షన్ సమాచారం ఓ బాధితుడిగా తనకు అధికారులు అందజేయలేదని, స.హ.చట్టం ద్వారా తెలుసుకోవాల్సి వచ్చిందని వెంకటనాగిరెడ్డి పేర్కొన్నాడు. స.హ.చట్టం ద్వారానే ఈ అక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకోగలిగానని, నాలుగేళ్లు పోరాడితే గాని తనకు న్యాయం జరగలేదని బాధితుడు పేర్కొనడం విశేషం.

:మరో కార్యదర్శికి తప్పని తిప్పలు..!

నాగలక్ష్మమ్మకు ఆస్తి ధృవీకరణ పత్రం ఇచ్చిన సందర్భంలో తాను విధుల్లో లేనని ధృవీకరించిన మరో కార్యదర్శిపై సదరు బాధిత కార్యదర్శి స.హ.చట్టం ప్రయోగించడంతో ఆ కార్యదర్శి ఆందోళనకు గురవుతున్నట్లు సమాచారం. తాను తూట్రాళ్లపల్లి బాధ్యతలు తీసుకున్న తర్వాత నిధుల వినియోగం, లేఔట్ల అనుమతులు, బిల్డింగ్ అనుమతులకు సంబంధించిన సమాచారం అడిగాడని, ఆ సమాచారం పూర్తి స్థాయిలో ఇస్తే తనకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని సమాచారం ఇవ్వాల్సిన కార్యదర్శి నాయకుల చుట్టూ తిరుగుతున్నట్లు తెలుస్తోంది. తనపై పోరాడుతున్న నాగిరెడ్డికి నచ్చచెప్పి నోరిమూపిస్తే తాను కూడా మౌనం వహిస్తానని బాధిత కార్యదర్శి చెబుతున్నాడని ఈ కార్యదర్శి నాయకుల వద్ద చెబుతున్నట్లు సమాచారం. ఏది ఏమైనా ఈ కార్యదర్శుల పంచాయితీ మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారడం విశేషం.

తుది ఓటర్ల జాబితాకు పటిష్ట చర్యలు చేపడుతున్నాం

- 2024 ఓటరు జాబితా విడుదల - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, జూలై 20 ప్రభాతవార్త

ఇంటింటి సర్వే, స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 కార్య క్రమాన్ని ఎటువంటి లోపాలకు ఆస్కారం లేకుండా పటిష్టమైన తుది ఓటర్ల జాబితాను జనవరి 5వతేదీ 2024 సంవత్సరం ప్రచురించేందుకు తగిన చర్యలు చేపడుతున్నామని గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా అందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి కోరారు. గురువారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024పై డిఆర్ఒ గాయత్రిదేవితో కలిసి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024లో ఎక్కడా కూడా ఎటువంటి పొరపాట్లకు ఆస్యారం లేకుండా బాధ్యతాయుతంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈఆర్ఒ, ఎఆఆర్ఒ, బూత్ లెవల్ అధికారుకు ఇప్పటికే స్పెషల్‌సమ్మరీ రివిజన్ 2024కి సంబంధించిన శిక్షణ తరగతులు నిర్వహించామని, జూలై 21 నుండి ఆగస్టు 21 వరకు బూత్ లెవల్ స్థాయి అధికారులతో ఇంటింటి ఓటర్ల పరిశీలన చేయడం జరుగుతుందన్నారు. అందుకు సంబంధించి మార్పులు, చేర్పులు, తొలగింపులు చేయడం, జాబితాలో సదరు ఓటరు ఫోటోల గుర్తింపు తదితర ప్ర క్రియలను జాగ్రత్తగా చేపట్టడం జరుగుతుందన్నారు. బూత్ లెవల్ స్థాయి అధికారులతో ఇంటింటి ఓటర్ల పరిశీలన చేస్తున్న సమయంలో గుర్తింపు పొందిన ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎటువంటి అపోహలు వుండకుండా అన్ని రకాల పార్టీలకు సంబంధించిన వారు బూత్ లెవల్ ఏజెంట్లుగా నియమించుకుని వారు కూడా భాగస్వాములు అయ్యేలా చూడాలని అలాగే బూత్ స్థాయి ఏజెంట్లు ఎంపిక చేసి జాబితాను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో సమర్పించాలన్నారు. ఇంటింటి ఓటర్ల పరిశీలన చేయడం జరుగుతుందని అప్పుడు గుర్తించిన మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించిన లిస్టు తయారు చేసి 2023 అక్టోబర్ 17న సమగ్ర ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని ప్రచురించిన జాబితాకు సంబంధించిన దరఖాస్తులు, అభ్యంతరాలు 2023 అక్టోబర్17 నుండి 2023 నవంబర్ 30వరకు మిగతా 2 లో

సమావేశంలో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఎం.గౌతమి

10వ తరగతిలో శతశాతం ఫలితాలకు కృషి చేయండి

-ప్రైవేటు పాఠశాలల్లో తనిఖీలు తప్పనిసరి -మెను ప్రకారమే మధ్యాహ్న భోజనం అందించాలి -జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

శ్రీసత్యసాయిజిల్లా, జులై 20, ప్రభాతవార్త ప్రతినిధి:

వచ్చే యేడాది నిర్వహించే 10వ తరగతి పరీక్షల్లో శతశాతం ఫలితాలు సాధించేందుకు ఇప్పటి నుండి ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు జిల్లా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. గురువారం పుట్టపర్తి కలెక్టరేట్‌లోని స్పందన సమావేశమందిరంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే మధ్యాహ్నభోజన పథకం అమలు, స్కూల్ డ్రాప్ ఔట్స్ ఛిల్డ్రన్స్, విద్యాకానుక, నాడు-నేడు, 10లో 100శాతం ఫిలితాల సాధన తదితర అంశాలపై ఎంఇఒలు, ప్రధానోపాధ్యాయులు తదితరులుతో కలెక్టర్ ఇన్‌చార్జ్ డిఇఒ రంగస్వామితో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సర్కారు బడులంటే గతంలో కనీస సౌకర్యాల కూడా ఉండేవి కావని, తన చిన్నతనంలో చెట్లక్రింద కూర్చోని చదువుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం నాడు-నేడు పథకం ద్వారా నాణ్యతకు పెద్దపీట వేస్తూ ఏచిన్నపొరపాటు జరగకుండా అభివృద్ధి చేస్తోందని, స్కూల్ నిర్వహణ బాధ్యత ఎంఇఓలకు అప్పగించిందన్నారు. పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యశించాలనే లక్ష్యంతో ప్రభుత్వం విద్యాకానుక, జగనన్న గోరుముద్ద, మధ్యాహ్నభోజనపథకం తదితర పథకాలను నిర్వహిస్తోందని, ప్రధానోపాధ్యాయులు మరింత మెరుగుపడేలా మిగతా 2 లో

ఆరేళ్ల పాపకు వాతలు పెట్టిన రాక్షసుడు

- ప్రైవేటు పార్ట్స్‌కు గాయాలు..ఆసుపత్రికి తరలించారు - ప్రియున్ని తప్పించేందుకు తల్లి యత్నాలు

పసిపాపకు వాతలు పెట్టిన దృశ్యం

చిన్నారి చంద్రిక

హిందూపురం, జూలై 20 ప్రభాతవార్త

అభం శుభం తెలియని ఆరేళ్ల పాప శరీరభాగాలపై ఓ దుర్మార్గుడు ఇనుప చలాకి కాల్చి వాతలు పెట్టి తీవ్రంగా గాయపరిచిన దారుణ సంఘటన హిందూపురం పోలీసుస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా వున్నాయి. కొటిపి బసవేశ్వరకాలనీలో నివసిస్తున్న అమృత కొన్నేళ్లుగా భర్తకు దూరమై ప్రియుడు మణికంఠతో సహజీనం సాగిస్తోంది. మొదటి భర్తకు జన్మించిన చంద్రిక స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 2వ తరగతి చదువుతోంది. బుధవారం రాత్రి ఇంటిలో చిన్నారి మూత్రవిసర్జన చేసిందన్న సాకుతో మణికంఠ కోపోద్రిక్తుడై ఇనుప చకాలిని పోయిపై కాల్చి పాప రెండు పిరుదులపై వాతలు పెట్టాడు. అంతేకా కుండా మూత్రవిసర్జన చేసే ప్రదేశంతో పాటు తొడలు, మూతిపై వాతలు పెట్టాడు. కాగా గురువారం ఉదయం పాఠశాలకు వెళ్లిన సమయంలో కింద కూర్చోకుండా నిల్చునే వున్నచంద్రికను చూసిన ఉపాధ్యాయురాలు ఎందుకు కూర్చోలేదని ప్రశ్నించింది. తనకు గాయాలు వున్నాయని పాపఏడ్చుకుంటూ చెప్పడంతో ఆశ్చర్యపోయిన ఆమె దుస్తులు తొలగించి ఈ దారుణ ఉదంతం వెలుగులోకి వచ్చింది. వెంటనే ఆ ఉపాధ్యాయురాలు పోలీసులకు సమాచారం అందించింది. విషయం తెలుసుకున్న మీడియా బృందం పాఠశాలకు వెళ్లి బాధితురాలితో మాట్లాడగా తన తండ్రిగా బావించిన మణికంఠ ఈ దారుణానికి ఒడిగట్టినట్లు బయటపడింది. ఆ చిన్నారి చెబుతున్నవిధానం తానుపడిన నరకయాతన చూసి అక్కడున్న వారు చలించిపోయారు. వెంటనే చికిత్సకోసం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దీనిని కప్పి పెట్టేందుకు తానే వాతలు పెట్టానని పాప తల్లి అమృత పోలీసుల ఎదుట బుకాయించింది. అయితే జరిగిన సంఘటనను తీవ్రంగా పరిగణించిన అప్‌గ్రేడ్ పోలీసులు చిన్నారిపై క్రూరమైన ఆకృత్యాలు, గాయపర్చడం తదితర సెక్షన్లను మణికంఠపై నమోదు చేసి విచారణ ప్రారంభించారు. కాగా విషయం తెలుసుకున్న వైసిపి ఇన్‌చార్జ్ దీపికావేణు, నాయకులు కొటిపి హనుమంతరెడ్డి, తదితరులు ప్రభుత్వాసుపత్రికి వెళ్లి చిన్నారిని పరామర్శించారు. పరారీలో వున్న నిందితున్ని పట్టుకుని కఠినంగా శిక్షించాలని కోరారు.

సీఎంగా జగన్ ఉన్నంత వరకు ఏ ఒక్క సంక్షేమ పథకం ఆగదు

- ప్రజలకు మేలు చేసేందుకే జగనన్న సురక్ష కార్యక్రమం - అర్బన్ ఎమ్మెల్యే అనంతీ వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, జులై 20 ప్రభాతవార్త

రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నంత వరకు ఏ ఒక్క సంక్షేమ పథకం ఆగదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని హమాలీ కాలనీ, యువజన కాలనీ, రాజీవ్ కాలనీ, నారాయణపురం జగనన్న సురక్ష క్యాంపులు గురువారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో అర్బన్ ఎమ్మెల్యే పాల్గొని లబ్దిదారులకు 11 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా వార్డు వాలెంటీర్, సచివాలయ వ్యవస్థలు అవినీతి రహితంగా ప్రజలకు ప్రజలకు గడప వద్దకే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. నాలుగేళ్ల పాలనలో రూ.3 లక్షల కోట్లు నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోనే జమచేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కిందన్నారు. ఇంకా ఎవరైనా అర్హులు ఉండి సంక్షేమ పథకాలు సాంకేతిక కారణాల వల్ల అందకుంటే వారికి కూడా మేలు చేకూరేలా జగనన్న సురక్ష కార్యక్రమంతోపాటు జగనన్నకు చెబుతాం కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోందన్నారు. గతంలో ఐదేళ్లపాటు పరిపాలన కొనసాగించి ఏ ఒక్క పథకాన్ని చేపట్టని ప్రతిపక్షాలు నేడు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మరోమారు ప్రజలను మోసగించేందుకు బూటకపు వాగ్దానాలతో మీ ముందుకు వస్తున్నారన్నారు. మీకు మేలు జరిగి ఉంటేనే రానున్న ఎన్నికల్లో తమను అండగా నిలవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధైర్యంగా చెబుతున్నారని, మంచి చేస్తున్న ప్రబుత్వానికి అండగా నిలవాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, నగర మేయర్‌మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, జెసిఎస్ కన్వీనర్లు ఆలమూరు శ్రీనివాసరెడ్డి, చింత క ఉంట మధు, కార్పోరేటర్లు మీనాక్షమ్మ, నరసింహులు, గోగుల లక్ష్మిదేవి, రహంతుల్లా, దుర్గాదేవి, కమల్‌భూషణ్, సర్పంచు ఆశాబి, ఎంపిపి వరలక్ష్మి, జడ్పిటిసి చంద్ర, ఎంపిటిసిలు నాగేంద్ర, స్రుతి, సంధ్య, ఖాజీవలి, బిసి సెల్ రీజనల్ కోఆర్డినేటర్ రమేష్‌గౌడ్, యువజన విభాగం మైనార్టీ విభాగం, మహిళా విభాగం ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి, సైఫుల్లా బేగ్, శ్రీదేవి, కొర్రపాడు హుస్సేన్‌పీరా, మార్కెట్‌యార్డు వైస్ చౌర్మన్ ఓబిరెడ్డి, వైసీపి నేతలు పోతులయ్య, నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

36వేల దొంగ ఓట్లు చేర్పించి గెలిచిన వ్యక్తి ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి

- మరోసారి అలాంటి తప్పిదం జరగకూడదు.. ప్రతి ఓటుపై నిఘా ఉండాలి - బీఎల్‌ఏలు రేపటి నుంచి డోర్‌టు డోర్ వెళ్లాలి

- అతి విశ్వాసం వద్దు.. విబేదాలను పక్కన పెట్టండి - రాప్తాడు టీడీపీ శ్రేణులకు మాజీ మంత్రి పరిటాల సునీత దిశ నిర్దేశం

మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సున్నీత , కార్యక్రమానికి హాజరైన టీడీపీ నేతలు, కార్యకర్తలు

రాప్తాడు, జులై 20 ప్రభాతవార్త

గత ఎన్నికల్లో రాప్తాడు నియోజకవర్గంలో 36వేల దొంగ ఓట్లు ఎక్కించి, ఆ ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తిప్రకాష్‌రెడ్డి అని మాజీ మంత్రి పరిటాల సునీత విమర్శించారు. ఇప్పుడు కూడా నకిలీ ఓట్లు చేర్పించి, మరోసారి గెలవాలని చూస్తున్నారని, ఈ సారి దీనిని కచ్చితంగా అడ్డుకుంటామని ఆమె అన్నారు. రాప్తాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇవాళ ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, బిఎల్ఏలు, మిగతా 2 లో

బాల్యవివాహ వ్యవస్థను కూకటివేళ్ళతో నిర్మూలించాలి

- ఉమ్మడి జిల్లాల్లో 37.3 శాతం బాల్యవివాహాలు - ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణకమీషన్ సభ్యులు

సమావేశంలో మాట్లాడుతున్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యులు

శ్రీసత్యసాయిజిల్లా,జులై 20, ప్రభాతవార్త ప్రతినిధి:

బాల్యవివాహ వ్యవస్థను కూకటివేళ్ళతో నిర్మూలించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యులు డా.గొండు సీతారాం, ఆదిలక్ష్మి, త్రిపర్ణ, బి.దామ్రవతిలు ముక్తకంఠంతో పేర్కొన్నారు. గురువారం ఎంపిడిఓ కార్యాలయం నందు సమావేశ మందిరంలో జిల్లా ఐసిడిఎస్ ఛైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలనపై వారు ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్.లక్ష్మికుమారి, జిల్లా ఛైల్డ్ డెవలప్ మెంట్, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం 18 యేళ్ళలోపే బాలికలు బాల్యవివాహాల బారిన పడుతున్నారని, చిన్నవయస్సులోనే పెళ్ళిళ్ళు చేసుకొని తల్లులవుతుండడంతో వారి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోందన్నారు. బాల్యవివాహాలను అరికట్టడంలో ప్రతిఒక్కరూ కృషి చేయాలని అందుకు కమీషన్ అండగా ఉంటుందన్నారు. మా కమీషన్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని, మంచిస్పర్శ, చెడు స్పర్శ, అనుచిత ప్రవర్తనపై బాలికలకు విస్తృతంగా అవగాహనకార్యక్రమాలు నిర్వహించాలన్నారు. శ్రీసత్యసాయి జిల్లా నందు 2022-23 సంవత్సరంలో బాల్యవివాహాలపై పోలీస్ స్టేషన్‌లలో ఎన్ని ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి?బాల్యవాహాల నివారణకు పాఠశాల విద్య నుండి స్త్రీ,శిశు సంక్షేమశాఖ, ఇతర శాఖల సమన్వయంతో ఎటువంటి చర్యలు చేపడుతున్నారు. మూఢాచారాల వల్ల బాల్యవివాహాల వివరాలు ఏమైనా సేకరించారా? కౌమార దశలో గర్భిణీలౌతున్న వారి వివరాలు, బాల్యవివాహాల్లో జిల్లా ఏ స్థానంలో ఉంది, గ్రామీణ, పట్టణ స్థాయిల్లో తీసుకుంటున్న చర్యలు తదితర వివరాలను సమీక్షించారు. అనంరతం కమీషన్ సభ్యులు ఆదిలక్ష్మి త్రిపర్ణ, పద్మావతిలు మాట్లాడుతూ, జాతీయ కుటుంబ సంక్షేమ శాఖ అధ్యాయనం-5 ప్రకారం రాష్ట్రంలో బాల్యవివాహాలు సగటున 29.30 శాతం ఉండగా, ఉమ్మడి శ్రీసత్యసాయి, అనంతపురం జల్లాలో 37.30 శాతం నమోదైనట్లు నివేదికలు తేటతెల్లం చేస్తున్నాయన్నారు. 2022-23 సంవత్సరంలో రాష్ట్రంలో 8,13,901 మంది గర్భం దాల్చారని, వారిలో 18 యేళ్ళలోపు వారు 51,414 మంది ఉన్నట్లు వైద్య ఆరోగ్యశాఖ గుర్తించిందన్నారు. బాల్యవివాహ నిరోధక చట్టం 2006, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు నెంబర్ 31ని అనుసరించి ఈ వివాహాలుజరగకుండా ముందస్తు చర్యలు చేపడుతూ, ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్‌పిలకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఇటువంటి వివాహాలు ప్రోత్సహించే తల్లిదండ్రులు, సమాజంలోని వ్యక్తులు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిదులపై కేసులు నమోదయ్యేలా చర్యలు చేపట్టాలని తాము ఆదేశాలు జారీ చేశామని, చట్టానికి ఎవరూ అతీతులు కారన్నారు. జిల్లాలో బాల్యవివాహాల నిర్మూలనకు అన్ని శాఖల అధికారులు మిగతా 2 లో

జిల్లా కేంద్ర ఆసుపత్రి అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

- రోగుల కోసం మెరుగైన చర్యలు - క్యాన్సర్ విభాగంలో రేడియోథెరపీ బంకర్లు - పరిశీలన కోసం ఉన్నతాధికారుల రాక

- ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కెఎస్ఎస్ వెంకటేశ్వరరావు వెల్లడి

డా.కెఎస్ఎస్ వెంకటేశ్వరరావు (ఫైల్‌ఫోటో)

అనంతపురం, జులై 20 ప్రభాతవార్త బ్యూరో

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కెఎస్ఎస్.వెంకటేశ్వరరావు వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి డా.వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, ఎంపి తలారిరంగయ్య, తదితర ఉన్నతాధికారుల సహకారంతో జిల్లాకేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని ఆయన వెల్లడించారు. ప్రభాతవార్త ప్రతినిధికి ఇచ్చిన ఇంటర్వ్యూలో జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఆయన వివరించారు. ఎంఎడిహెచ్ కమిటీ సూచనల మేరకు ఆసుపత్రిలో తగిన మార్పులు చేసి రోగుల కోసం మెరుగైన మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. ఆసుపత్రిలోని క్యాన్సర్ విభాగంలో రేడియో థెరపీ బంకర్లు ఏర్పాటు చేయాలని యోచిస్తున్నామన్నారు. ఇందుకోసం బంకర్లు ఏర్పాటు చేసేందుకు పరిశీలించేందుకు ఉన్నతాధికారులు ఈ నెలలో ఆసుపత్రికి రానున్నట్లు ఆయన వెల్లడించారు. రేడియో థెరపీ బంకర్లు ఏర్పాటు మిగతా 2 లో

04ATP20_04ATP20.qxd 20-07-2023 PM 11:07 Page 1

మడుగులో బడి, గుడి..! నిర్లక్ష్యపు ఒరవడి..!

నీటిమడుగులో ప్రాథమిక పాఠశాల

పెద్దమ్మగుడి ముంగిట నీటి మడుగు

తాడిపత్రి, జులై 20 ప్రభాతవార్తః పంచాయతీలకు తోడుగా సచివాలయాలు వచ్చినా పల్లెల తీరు ఏ మాత్రం మారలేదనడానికి ఈ చిత్రాలే నిదర్శనం. గ్రామాల్లో మురుగు నీటి మార్గం దేవుడెరుగు..కనీసం వర్షపు నీరు పారే మార్గం లేక ఎక్కడి నీరు అక్కడే నిలిచిపోతున్నాయి. వర్షం పడితే చాలు పల్లెల రూపురేఖలు మారిపోతున్నాయి. దీంతో వీధుల్లో అడుగుపెట్టలేని పరిస్థితి ఏర్పడింది. యాడికి మండలం కూర్మాజి పేటలో వీధు ల్లోని నీరంతా పెద్దమ్మ గుడి, ప్రాథమిక పాఠశాల వద్దకు చేరి ముందుకు వెళ్లలేక నీటి మడుగులా పరిస్థితి తయారైంది. భక్తులు గుడికి వెళ్లాలన్నా, విద్యార్థులు పాఠశాలకు పోవాలన్నా, గ్రామస్థులు ఊరు బయటికి రావాలన్నా ఈ నీటి మడుగును దాటుకొని వెళ్లాల్సి వస్తోందని గ్రామస్థులు గగ్గోలు పెడుతున్నారు. వర్షపునీరు సహజసిద్ధంగా వెళ్లే దారి లేక వర్షం వచ్చిన ప్రతిసారి బడి గుడి నీట మునిగినంత పరిస్థితి దాపురించింది. రాయలచెరువు పంచా యతీలో ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు హెచ్చు మీరుతున్నా అధికారులు చోద్యం చూస్తుండటంతోనే ఇలాంటి పరిస్థితులు తలెత్తుతున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. అడ్డుకట్టలేని ఆక్రమ ణలు, అధికారుల నిర్లక్ష్యపు ఒరవడి ఇలాగే కొనసాగితే మరిన్ని అవస్థలు తప్పవని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

తండ్రికి తగ్గ తనయుడు వైఎస్ జగన్

- వివక్షతకు తావులేకుండా సంక్షేమ పథకాలు - గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే సిద్దారెడ్డి

వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

కదిరి, జులై 20 ప్రభాతవార్త

ఉమ్మడి రాష్ట్రంలో దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి చేసిన సేవలు ఇప్పటికీ ప్రజలు మరువలేక పోతున్నారని, తండ్రికి తగ్గ తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తండ్రి ఆశయాలను నెరవేరుస్తూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్నారని ఎమ్మెల్యే డా.పివి. సిద్దారెడ్డి తెలిపారు. గురు వారం గాండ్లపెంట మండల పరిధిలోని సోమయాజుల పల్లి గ్రామ సచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామం లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకుని సత్వరమే పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని సంబంధత శాఖ అధికారులను ఎమ్మెల్యే ఆదేశిం చారు. అనంతరం ప్రభుత్వం ముద్రించిన సంక్షేమ కరపత్రికలను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. వైకాపా ప్రభుత్వం అధికారంచేపట్టిన తర్వాత వివక్షతకు తావు లేకుండా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మకమైన మార్పులతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సమానంగా ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. గతంలో లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారని వైకాపా సర్కార్, గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి అర్హులైన లబ్దిదారులను గుర్తించి నేరుగా సంక్షేమ పథకాలను అందజేస్తున్నారన్నారు. గత సార్వ త్రిక ఎన్ని కల్లో ఇచ్చిన హామీలను అమలు పరిచిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే గ్రామంలోకి రాగానే వైకాపా నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష పథకం ప్రజలకు ఓ వరం : ఆలూరి సాంబశివారెడ్డి

మాట్లడుతున్న ఆలూరి సాంబశివారెడ్డి

వాటర్ ట్యాంక్‌కు భూమిపూజ చేస్తున్న సాంబశివారెడ్డి

బుక్కరాయసముద్రం, జూలై 20 ప్రభాతవార్త

జగనన్న సురక్ష పథకం ప్రజలకు ఓ వరమని రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరి సాంబశివారెడ్డి అన్నారు.గురువారం బుక్కరాయ సముద్రం మండల పరిదిలోని వడియం పేట,రెడ్డిపల్లి గ్రామాల్లో జరిగిన జగనన్న పురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతు ప్రజలు పలు సర్టిఫికెట్లకొరకు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగే పనిలేకుండ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఆయా గ్రామాల్లోనే అవసరమైన సర్టిఫికెట్లను అందించడం ఒక బృహత్తర కార్యక్రమం అన్నారు. గత ప్రభుత్వంలో లాగ నాయకులచుట్టూ తిరగకుండా నేరుగా మీ ఇంటివద్దకే పరిపాలన అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మో హన్‌రెడ్డి అని అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో 11 రకాల సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు.ఈ అవకాశాన్ని ప్రజలు సద్వి నియోగం చేపుకోవాలన్నారు. అనంతరం లబ్దిదారులకు 632 ధ్రువీకరణ పత్రాలను అందజేయడం జరిగింది. అనంతరం వడియంపేట గ్రామానికి 50 లక్షల నిధులతో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు.ఈ కార్య క్రమంలో వారితో పాటు వైసిపి మండల ఇన్‌చార్జి ఆలూరి రమణరెడ్డి, మాజి ఎంపీపీ రాజశేఖ ర్‌రెడ్డి, ఎంపీపీ సునీత,జడ్పిటీసి నీలం భాస్కర్, జెసిఎస్ కన్వీనర్ పసులూరు బయపరెడ్డి, వైస్ ఎంపీపీ 2 సాకే విజయ లక్ష్మి,తహాశీల్దార్ రమాదేవి, ఎంపిడిఓ విజయ భాస్కర్, సర్పంచు నరసమ్మ, లక్ష్మనారాయణ,నందినేని మల్లి, కాలవ నారాయణస్వామి, నాగలింగారెడ్డి, పురుషోత్తం, రంగా(రాయల్), అనంతు, తోపాటు వివిధ శాఖల అదికారులు వైసిపి నాయకులు కార్యకర్తలు తదితిరులు పాల్గొన్నారు.

ఇంటింటి ఓటర్ సర్వేకు అన్ని పార్టీలు సహకరించండి

- సబ్ కలెక్టర్ కార్తిక్

మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ కార్తిక్

హాజరైన అధికారులు

పెనుకొండ, జులై 20 ప్రభాతవార్త

ఇంటింటికీ ఓటరు జాబితా సర్వేకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తిక్ కోరారు. గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల నాయకులు పలు సందేహాలను వ్యక్తం చేశారు. వారి సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్సిపి తెలుగుదేశం కాంగ్రెస్‌జనసేన సిపిఎం, సిపిఐ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

గగడపగడపకు మన ప్రభుత్వంలో పాల్గొన్న ఎమ్మెల్యే

ప్రజలకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎంఎల్‌ఏ తిప్పేస్వామి

గుడిబండ, జులై 20 ప్రభాతవార్త

గుడిబండ మండల పరిధిలోని మందలపల్లి రామ సచివాలయంలో గడ పగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎల్‌ఏ తిప్పేస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన దీన్నేహట్టి, ఎంఎస్ తాండ గ్రామాలలో ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అలాగే ఎంఎస్ తాండ, దీన్నే హట్టి అంగన్‌వాడీ సెంటర్లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్కలిగ కార్పోరేషన్ చైర్మన్ నళిని, జడ్పిటిసి భూతరాజు, మండల సచివాలయ కన్వీనర్ శివకుమార్, సింగిల్ విండో అధ్యక్షులు చంద్రశేఖర్, మార్కెట్‌యార్డు డైరెక్టర్ సురేష్, సర్పంచులు డిఎల్ యంజరేగౌడ్, సతీష్, రంగస్వామి, ఎంపిడిఓ రామారావు, గుడిబండ ఎస్సై ముని ప్రతాప్, తహశీల్దారు నాగ భూషణం, విద్యుత్ ఏఈ విశ్వనాథ్, హౌసింగ్ ఏఈ సుదర్శన్, ఏపిఓ భార్గవి, మండల ఎస్సీ సెల్ రమేష్, బిసి సెల్ అధ్యక్షులు పాండు, స్థానిక నాయకులు రమేష్, రంగ నాథ్, కృష్ణ మూర్తి, పరమేష్, సిసిగిరి నాగన్న, సిద్దు, భోజరాజు తదితరులు పాల్గొన్నారు.

జోన్ 5 ప్రత్యేక అధికారి ఎంవి శ్రీనివాసులు జిల్లా పర్యటన

పాల్గొన్న ప్రత్యేక అధికారి శ్రీనివాసులు

అనంతపురం కలెక్టరేట్, జూలై 20 ప్రభాతవార్త

జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సీడాప్ ఆధ్వర్యంలో గురువారం ప్రశాంతి జిల్లా సమైక్య నందు జోన్5 ప్రత్యేక అధికారి ఎంవి శ్రీనివాసులు సిడాప్ సిఇఓ ఆధ్వర్యంలో ఐటిఐ పాలిటెక్నిక్ కాలేజీల పారిశ్రామికవేత్తలతో సమావే శాన్ని నిర్వహించారు. అలాగే ఐటిఐ మరియు పాలిటెక్నిక్ కాలేజీలను ఆధునీ కరించడానికి పారిశ్రామికవేత్తల యొక్క సహాయ సహకారాలు కాలేజిల్లో ఆధునిక ల్యాబ్, విద్యార్థులకు ఆధునిక బోధనా పద్ధతులు, పరిశ్రమ నందు విద్యార్థులకు ఉపాధి అవకాశాలు ఇతర విషయాల గురించి చర్చించారు. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లా నుండి ఐటిఐ మరియు పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, ప్రముఖ పారిశ్రామికవేత్తలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పథక సంచాలకులు నరసింహారెడ్డి, స్టేట్ మిషన్ మేనేజర్ విజయ, జాబ్స్ డిస్ట్రిక్ మేనేజర్ సూర్యనారాయణ, డిఎస్‌డిఓఎస్ రాజకుమార్, అబ్దుల్‌కయుం, సిబ్బంది పాల్గొన్నారు.

పిఎం కిసాన్ ఈకెవైసి సకాలంలో పూర్తి చేస్తాం

- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్, జూలై 20 ప్రభాతవార్త

పిఎం కిసాన్ ఈకెవైసి సకాలంలో పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. అమరావతి నుండి గురువారం స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు, రెవెన్యూ, రీ సర్వే, జాతీయ రహదారులకు భూ సేకరణ, 22ఎ తొలగింపు, టవర్లకు భూ కేటాయింపు, రెవెన్యూ సదస్సు గ్రీవెన్స్, వ్యవసాయ పశుసంవర్ధక, డెయిరీ అభివృద్ధి, హౌసింగ్, ఇళ్ల స్థలాలు, ఇళ్ల నిర్మాణం, పంచాయతీరాజ్ పరిధిలో ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు, ఉపాధి హామి జగనన్నకు చెబుదాం , తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి సంబంధిత కార్యదర్శులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు వర్చువల్ విధానంలో సమీక్షించారు. అనంతపురం నుండి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పిఎం కిసాన్‌కి సంబంధించి రైతులు ఈకెవైసి ప్ర క్రియను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ ఉమామహేశ్వరమ్మ, పశుసంవర్ధకశాఖ జెడి డాక్టర్ సుబ్రమణ్యం, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, హౌసింగ్ పిడి కేశవనాయుడు, మెప్మా పిడి విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్ర ఆసుపత్రి అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

(మొదటి పేజీ తరువాయి) చేస్తే క్యాన్సర్ విభాగంలో అధునాతన సౌకర్యాలు కల్పించినట్లు అవుతుందని, ఇందుకోసం ప్రతిపాదనలు కూడా పంపుతున్నామన్నారు. అనంతపురం శాసనసభ్యులు, అధికారుల ప్రోత్సాహంతో రోగులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల పోస్టులు ఖాళీగా లేవని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు డాక్టర్ల పోస్టులను ప్రభుత్వం భర్తీ చేస్తోందన్నారు. ఆసుపత్రిలో మందుల కొరత లేదని ఓ ప్రశ్నకు సమాధానంగా ఆయన చెప్పారు. ఆసుపత్రికి వైద్యులు, ఇతర వైద్య సిబ్బంది సరైన వేళలకు వచ్చి చక్కగా విధులు నిర్వర్తించేందుకు ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నామన్నారు. 1968లో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పడిందన్నారు. 2000 సంవత్సరంలో ఆసుపత్రిలోనే మెడికల్ కాలేజీ ఏర్పాటుతోపాటు ఆసుపత్రిని విస్తరణ చేయడం జరిగిందన్నారు. జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో ఇన్‌పేషంట్, ఔటోపేషంట్లు కూడా భారీ సంఖ్యలో వస్తున్నారన్నారు. రోజుకు 2వేల మంది ఔటోపేషంట్లు, వెయ్యి మంది ఇన్‌పేషంట్లు ఆసుపత్రికి వచ్చి వైద్యం చేయించుకుంటున్నారన్నారు. 2022 సంవత్సరంలో 8 విభాగాలతో అనంతపురంలోనే మరోచోట సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేసిందన్నారు. అక్కడ కూడా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర మరమ్మత్తులు ఇతర నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం 3 కోట్ల రూపాయలను కేటాయించిందని ఆ నిధులతో అధికారులు తగిన చర్యలు చేపడుతున్నారన్నారు. ఇదే విధంగా జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో సర్జికల్, మెడికల్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం కోసం అధునాతన సౌకర్యాలతో ఆసుపత్రిని నిర్మించేందుకు 2022 సంవత్సరంలో శంఖుస్థాపన చేశారని గుర్తు చేశారు. ఈ నిర్మాణాలను మెగా ఇంజినీరింగ్ సంస్థ వారికి అప్పగించినట్లు ఆయన తెలిపారు. 2025 జనవరిలోగా సర్జికల్, మెడికల్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేయాలన్న లక్ష్యంతో కాంట్రాక్టు పనులను అప్పగించినట్లు డా.కెఎస్ఎస్.వెంకటేశ్వరరావు తెలిపారు. కాలిన రోగులకు ప్రత్యేక వార్డును ఆసుపత్రిలో ఏర్పాటు చేశామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి చిడతల రజిని ఇటీవల ప్రారంభించినట్లు ఆయన గుర్తు చేశారు. అదే విధంగా తల్లి, పిల్ల సంరక్షణ కోసం 200 పడకల విభాగాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు డాక్టర్లు, వైద్య సిబ్బంది, అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని ఇందు కోసం తాము ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నామని ఆయన వివరించారు.

అడ్డదార్లుల్లో అడుగులేస్తున్న వైసీపీ...కాలవ

పార్టీ శ్రేణుల సమావేశంలోల మట్లాడుతున్న మాజీ మంత్రి కాలవ

సమావేశంకు హాజరైన తెదేపా శ్రేణులు

డి.హిరేహాళ్ జులై 20 ప్రభాతవార్తత

రాష్ట్రంలో అన్ని సామాజికవర్గాల ప్రజాభిమానం కోల్పోయిన వైకాపా నాయకత్వం 2024 ఎన్నికల్లో లబ్ది కోసం అడ్డదార్లుల్లో అడుగులు వేసేందుకు సిద్ధమై ందని మాజీ మంత్రి, తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం డి.హిరేహాళ్ మండల పరిధిలోని చెర్లోపల్లి, నాగలా పుర ం గ్రామాల మధ్య వెలసిన నాగలింగేశ్వరస్వామి ఆయల కల్యాణ మండపంలో తెదేపా మండల కన్వీనర్ హనుమంతరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెదేపా రియల్ టైమ్ స్ట్రాటెజీ లో శిక్షణ, ఓటరు వెరిఫికేషన్ పై తతెదేపా శ్రేణుల అవగాహన కార్య క్రమంలో కాలవ ప్రసంగించారు. త్వరలోనే రాబోవవు సాదారణ ఎన్నికలను క్షేత్ర స్థాయిలో ధైర్యంగా ఎదుర్కొని వైకాపా వారి ఆగడాలను అడ్డుకునేందుకు యూనిట్, క్లస్టర్, బిఎల్‌ఏలతో పాటు సెక్షన్ ఇన్‌ఛార్జ్‌లు సైనికుల్లా పోరాడాలని కాలవ తెదేపా శ్రేణులను మేల్కొలిపారు.

వైసీపీ నాలుగేళ్ళ పాలనలో అభివృద్ధి పడకేసిందని రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ఆయన అనుచ రగణం దోపిడీలు, దౌర్జన్యాలు, అక్రమార్జనకే పెద్దపీటవేసి రాయదుర్గం ని యోజకవర్గం ప్రజల బాగోగులు గాలికొదిలేశారని కాలవ మండిపడ్డారు. వైకా పా శ్రేణులు గుర్తుంచుకోండి మీరు చేస్తున్న అవినీతిని క్షేత్ర స్థాయిలో బట్ట బయలు చేసేందుకు తెదేపాలోని ప్రతి కార్యకర్త ఓ సైనికుడిలా పనిచేస్తూ నియోజకవర్గం ప్రజలకు వివరిస్తారని కాలవ హెచ్చరికలు జారీచేశారు. వైకా పా వారి అక్రమాలను, దౌర్జన్యాలను ఎదుర్కొనే ప్రతి తెదేపా కార్యకర్తకు తాను అండగా ఉంటానని ఓటరు వెరిఫికేషన్ కార్యక్ర మంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించి వైసీపీ దొంగాటలకు చెక్కపెట్టాలని ఈ సమయంలో పార్టీ శ్రేణులు ప్రతి ఒక్కరు ఓ సైనికుడిలా పనిచేయాలని పార్టీ కార్యకర్తలు, నాయకుల్లో కాలవ జోష్ నింపారు. రాబోవు ఎన్నికల్లో రాయ దుర్గం నియోజక వర్గంలో తెదేపా ను అధికారంలోకి తేవడానికి, మన అధినాయకుడు నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమం త్రిని చేయడానికి మనమందరం ఐక్యంగా పనిచేసి తెదేపాకు రాష్ట్రంలో పూర్వవైభవం తేవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రతి తెదేపా కార్యకర్త ఇది దృష్టలో ఉంచుకుని అడుగులు వేయాలని కాలవ పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ సమావేశంలో మండల పరిధిలోని తెదేపా కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర వాల్మీకి బోయ అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్‌కు అపూర్వ స్వాగతం

- వాల్మీకుల అభివృద్ధికి కృషి చేస్తా.. పొగాకు రామచంద్ర

భారీ వాహన ర్యాలీతో పొగాకు రామచంద్ర

పొగాకు రామచంద్రకు అభినందనలు తెలుపుతున్న పెనుకొండ మాజీ సమన్వయకర్త బాబుల్‌రెడ్డి

పెనుకొండ, జులై 20 ప్రభాతవార్త

రాష్ట్ర వాల్మీకి బోయ అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన పొగాకు రామచంద్ర గురువారం పెనుకొండకు వస్తున్న నేపథ్యంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు, అభిమానులు వాల్మీకి సామాజిక వర్గ నాయకులు అపూర్వ స్వాగతం పలికారు. విజయవాడ బిసి భవన్‌లో బుధవారం ప్రమాణ స్వీకారం చేసిన పొగాకు రామచంద్ర విజయవాడ నుంచి బెంగుళూరుకు విమానంలో చేరుకున్నారు. ఆంధ్ర రాష్ట్ర సరిహద్దు కొడికొండ వద్ద దాదాపుగా 300 వాహనాలతో వాల్మీకి సామాజిక వర్గ నాయకులు వైఎస్ఆర్‌సిపి నాయకులు కార్యకర్తలు రామచంద్రకు ఘన స్వాగతం పికారు. అక్కడి నుంచి భారీ వాహన ర్యాలీతో పాలసముద్రం సోమందేపల్లి పెనుకొండ మీదుగా అమ్మవారి పల్లికి ర్యాలీ చేరుకుంది. మార్గం మధ్యలో సోమందేపల్లి మండల కేంద్రంలో వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పెనుకొండ బాబయ్య స్వామి దర్గాలో ప్రత్యేక పూజలు, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అక్కడ నుంచి భారీ వాహన ర్యాలీ అమ్మ వారిపల్లికి చేరుకుంది. వాల్మీకులు వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు రామచంద్రకు అభినందనలు తెలపడానికి భారీ సంఖ్యలో అమ్మ వారి పల్లికి చేరుకున్నారు. ఈ సంద ర్భంగా పొగాకు రామచంద్ర మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్‌రెడ్డి ఇంత పెద్దగా బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. వాల్మీకి బోయల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి వాల్మీకి బోయల సమస్యను గుర్తించి పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

ఈవిఎం గోదాములను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

గోదాముకు తాళం వేస్తున్న కలెక్టర్

గోదాము తనిఖీ చేస్తున్న కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్, జూలై 20 ప్రభాతవార్త

అనంతపురంలోని ఎన్‌జిఓ హోం పక్కన వున్న ఈవిఎం గోదాములను జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి తనిఖీ చేశారు. త్రైమాసిక తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్‌తో పాటు డిఆర్ఓ గాయత్రిదేవి, ఆర్డీఓ మధుసూదన్, పలువురు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు గురువారం ఈవిఎం గోదాములను పరిశీ లించారు. అనంతరం అందరి సమక్షంలో ఆయా ఈవిఎంల గోదాము గదుల తలుపులకు సీళ్లను కలెక్టర్ తీయించారు. ఆ తరువాత లోపల భద్రపరిచిన ఈవిఎం యంత్రాలతో పాటు గదుల్లో వున్న వివి ప్యాట్స్ ఇతర ఎన్నికల నిర్వహణకు సంబంధించిన వస్తుసామాగ్రిని భద్రత చర్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ గోదాముల వద్ద ఏవైనా సమస్యలు వున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం వర్షాకాలం పలు జాగ్రత్తలు, పరిసరాల్లో పరిశుభ్రంగా వుంచుకోవాలని, అలాగే విద్యుత్ సరఫరా ఇతరత్రా అంశాలపై దృష్టి సారి ంచాలని సూచించారు. అలాగే ఈవి ఎంలను భద్రపరిచిన తీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేసి తనిఖీ ముగింపులో సంబంధిత గోదాం తలుపులకు మరోమారు తాళం వేయించి సీళ్లు వేయించి పర్యవేక్షణ రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఈకార్య క్రమంలో తహశీల్దార్ శ్రీధర్‌మూర్తి, ఎన్నికల విభాగం డిప్యూటి తహశీల్దార్ కనకరాజు, దివాకర్, తదితరులు పాల్గొన్నారు.

తుది ఓటర్ల జాబితాకు పటిష్ట చర్యలు చేడుతున్నాం

(మొదటి పేజీ తరువాయి) స్వీకరించడం జరుగుతుందని దరఖాస్తులు, అభ్యంతరాల స్వీకరణకు అక్టోబర్ 28, 29, నవంబర్ 18,19 తేదీల్లో బూత్‌స్థాయిలో ప్రత్యేక కా ్యంపులు నిర్వహించడం జరుగుతుందని అందుకు సంబంధించిన పరిష్కారం డిసెంబర్ 26 నాటికి పూర్తి చేసి 2024 జనవరి 5వతేదీ ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమం పూర్తి అయ్యే వరకు ప్రతి బుధవారం నియోజకవర్గం స్థాయిలో ప్రతి నియోజకవర్గం కేంద్రంలో ఈఆర్ఒ, ఎఈఆర్ఒ స్థాయిలో సమవేశాలు నిర్వహిస్తారని అలాగే ప్రతి బుధవారం జిల్లా స్థాయిలో కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి వారి కార్యాలయంలో గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇంటింటి పరిశీలన కార్యక్రమంలో పాల్గొని ప్రస్తుతం వున్న ఓటర్ల జాబితాలో ఏమైనా ఇంటి నెంబర్లు, ఓటర్ల వయసు, పుట్టినతేదీలు, ఒకే ఇంటి నందు ఎక్కువ మొత్తంలో ఓటర్లు వుండడం లాంటి పొరపాట్లు గమనించిన యెడల వాటిని సంబంధిత బిఎల్ఒ, ఎఇఆర్ఒ, ఈఆర్ఒ, జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకరావాల్సిందిగా కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. 2024 జనవరి నాటికి 18 సంవత్సరాలు వున్న యువతీ యువకులు అర్హత కలిగి ఓటర్లుగా నమోదుకాకుంటే వారి నుండి సంబంధిత పత్రాలు తీసుకుని జనవరి 5వతేదీన ప్రచురించనున్న చివరి జాబితాలో వారిని పొందుపర్చగలమని కలెక్టర్ పేర్కొన్నారు. ఏ ఇంటికి ఎన్ని ఓట్లు వున్నాయన్న అంశాన్ని పరిశీలిస్తామన్నారు. పోలింగ్ కేంద్రాలకు కొన్ని ప్రాంతాల్లో వెళ్లడానికి సరైన మార్గం లేదని అటువంటి వాటిని మార్చి వేరే ప్రదేశంలో ఏర్పాటుచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఇందుకు కలెక్టర్ స్పందిస్తూ తగిన చర్యలు తీసుకుంటామని అదేవిధంగా అటువంటి పోలింగ్ స్టేషన్ల వివరాలు ఏవైనా దృష్టికి వస్తే డిఆర్ఒ గాయత్రిదేవికి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భారత ఎన్నికల కమీషన్ ఉత్తర్వుల మేరకు ఈ ప్రక్రియలో వాలంటీర్ల ప్రమేయం వుండబోదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వైసిపి ప్రతినిధులు శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి నారాయణ, బిజెపి ప్రతినిధులు అశోక్‌కుమార్, ఈశ్వరయ్య, సిపిఎం నల్లప్ప, బిఎస్‌పి నాగభూషణం, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డిప్యూటి తహశీల్దార్ కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.

10వ తరగతిలో శతశాతం ఫలితాలకు కృషి చేయండి

(మొదటి పేజీ

ప్రతి వార్డెన్ స్థానికంగా నివాసం ఉండాలి - సోషల్ వెల్ఫేర్ జెడి ఆదేశం

అనంతపురం న్యూటౌన్, జులై 20 ప్రభాతవార్త

నగరంలోని బిసి స్టడీ సర్కిల్‌లో గురువారం జిల్లాలోని ఎస్సీ హాస్టల్స్ వార్డెన్‌లతో జెడి మధుసూధన్‌రావు సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం నూతనంగా విడుదల చేసిన ప్రభుత్వఉత్తర్వుల ద్వారా వసతి గృహాలు, గురుకుల పాఠశాలల నిర్వహణ, పరిపాలనా పరమైన, పర్యవేక్షణ యంత్రాంగము క్రమబద్ధీకరణ, విద్యార్థుల భద్రత, ఆపద సమయాల్లో/ జరగరాని దుర్ఘటనలు జరిగినప్పుడు వ్యవహరించవలసిన తీరు, విద్యార్థుల ఆరోగ్యము, పరిశభ్రత వంటి అంశాలపై వెలువరించిన ప్రామాణికంగా నిర్దేశించబడిన కార్యచరణ విధానాల అమలుకు సంబంధించి విపులంగా సూచనలు జారీ చేశారు. నిర్దేశిత సమయంలోపు శాఖాపరమైన నివేదికలను అందజేయడంలో జాప్యం చేయడం తగదని సహాయ సాంఘీక సంక్షేమ అధికారులకు తెలియజేశారు. వసతి గృహాల్లో ప్రవేశాల ప్రక్రియ కచ్చితంగా ఈ నెలాఖరు లోపు పూర్తిగా చేయాలని, బయోమెట్రిక్ హాజరు తప్పకుండా తీసుకోవాలని, ఎస్‌సి సి, ఎస్‌ఎస్‌ఎస్‌లో చురుగ్గా పాల్గొనే విద్యార్థులను ప్రోత్సహించాలని సూచి ంచారు. ప్రతి వార్డెన్‌ను కచ్చితంగా స్థానికంగా నివాసం ఉండాలని, అలా స్థానికంగా నివాసం ఉండటం వలన ఇలాంటి సమ స్యలు రావని, సమ స్యలు వచ్చి న వెంటనే పరిష్కరించుకోవచ్చు అన్నారు. అందరూ వార్డెన్లు మీ విధులను వందశాతం బాధ్యతగా నిర్వర్తించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహాయ సంక్షేమ అధికారులు దామోదర్‌రెడ్డి, రాధిక, రామ్మోహన్, పక్కీరయ్య, వార్డెన్‌లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జెడి మధుసూధన్‌రావు

ఏరా ఇంటర్నేషనల్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

అనంతపురం న్యూటౌన్, జులై 20 ప్రభాతవార్త

కరువు జిల్లా అయిన అనంతపురం జిల్లా వ్యాప్తంగా కెజి నుంచి పిజి వరకు ఉచిత విద్య అందించాలనే డిమాండ్ ఉన్నప్పటికీ ప్రైవేట్ కార్పోరేట్ విద్యా సంస్థలు విచ్చలవిడిగా విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి లక్షల రూపాయలు వసూలు చేస్తున్నా ప్రైవేట్ కార్పోరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుళ్లాయిస్వామి, కార్యదర్శి చిరంజీవి గురువారం డిఈఓకు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ.. అనంతపురం జిల్లా వ్యాప్తంగా రోజురోజుకు పుట్టగొడుగుల వి ద్యా సంస్థలు పుట్టకొని వస్తున్నాయి. అనుమతి లేకుండా పాఠశాలలు నడప్డమే గాక, లక్ష రూపాయలు ఫీజు వసూలు చేయడమే కాక, ఎటువంటి వస తులు కల్పించకుండా, అనంతపురం జిల్లాలో కొత్తపద్ధతి ఫీజు కట్టడం ఆల స్యం అయితే వడ్డీ పద్ధతిలో ఫీజు చెల్లించాలని అక్షింతలు పెట్టిన ప్రైవేట్, కా ర్పోరేట్ విద్యా సంస్థలు. ముఖ్యంగా అనంతపురం నగర శివారు బళ్లారి రో డ్డులో ఉన్నటువంటి ఏరా ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం వినూత్నమై న పద్ధతిలో, ధనార్జన ధేయంగా వడ్డీ కలిపి ఫీజు చెల్లించాల్సిందిగా విద్యా ర్థులు తల్లిదండ్రులకు నోటీసులు పంపించారు. విద్యపేరుతో వ్యాపారం చేస్తు న్న ఎరా ఇంటర్నేషనల్ స్కూల్ యాజ మాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. అదే పద్ధతిని కొన్ని పాఠశాలలు కొనసాగిస్తున్నాయి. అటువంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి. ఫీజు నియంత్రణ కమిటీ వేయాలి. అనుమతులు లేకుండా కొనసాగిస్తున్న పాఠశాలపై చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రత్యక్షంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉమా మహేష్ వంశీ ఆనంద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

రజక వృత్తిదారులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

- జులై 21న అనంతలో రజక వృత్తిదారుల రాష్ట్ర సదస్సు - సదస్సులో భాగంగా అనంతలో బైక్ ర్యాలీ - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ - చేతి వృత్తి దారులసమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజినేయులు

అనంతపురం, జులై 20 ప్రభాతవార్త బ్యూరో

సమాజాన్ని పరిశుభ్రంగా ఉంచే రజక వృత్తి దారులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు పాలక ప్రభుత్వాలు సామాజిక భద్రతా చట్టాన్ని తీసుకురావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం జిల్లా కేంద్రంలో గురువారం రజక వృత్తి దా రులు బైక్ ర్యాలీ నిర్వహించారు. చేతి వృత్తి దారుల సమాఖ్య రాష్ట్ర కార్య నిర్వహక అధ్యక్షులు లింగమయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, చేతి వృత్తి దారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజినేయులు ముఖ్య అతిథులుగా హాజర య్యారు. ముందుగా జగదీష్ జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ వృత్తి నైపుణ్యంతో సమాజాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న రజకుల గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటారని వారికి అండగా ఉండాల్సిన బాధ్యత పాలక ప్రభుత్వాలపై ఉందన్నారు. రజక వృత్తిదారులకు ప్రభుత్వాలు, గ్రామీణ ప్రాంతాల ప్రజలు సహకరించక పోవడంతోనే వారు వృత్తిని వదలి ఇతర పనుల వైపు మొగ్గు చూపాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గిరి జన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రామాంజి నేయులు, చేతి వృత్తి దారుల సమాఖ్య జిల్లా హరికృష్ణ, నాయకులు నాగప్ప, ధనుంజయ, రాజు, పెయింటర్ భూషణ, మల్లికార్జున, ఆదినారాయణ, రజకులు తదితరులు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పేదలకు విద్యుత్ మీటర్లు ఇవ్వాలి - సిపిఎం నేతలు

అనంతపురం అర్బన్, జులై 20 ప్రభాతవార్త

రాజీవ్ కాలనీ పంచాయితీలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పేదలకు కరెంటు సౌకర్యం కల్పించి, విద్యుత్ మీటర్లు ఇవ్వాలని సిపిఎం పార్టీ 1వ నగర కమిటీ ఆధ్వర్యంలో గురువారం పంచాయితీలోని సచివాలయం ఒకటి దగ్గర జరుగుతున్న జగనన్న సురక్ష కార్యక్రమానికి వచ్చిన అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకట రామిండ్డికి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా సిపిఎం పార్టీ 1వ నగర కార్యదర్శి రామిరెడ్డి మాట్లాడుతూ.. అనంతపురం మండల తహశీల్దా రు పేదలపై ద్వేషం పెంచు కునిపేదలు నివసిస్తున్నటువంటి కాలనీలో విద్యుత్ అధికారులకు కరెంటును సరఫరా నిలిపివేయాలని తెలపడం దారుణం అన్నారు. ఇప్పటికే తహశీ ల్దారు కార్యాలయం దగ్గర అనేక సార్లు ఆందోళన చేసిన అధికారులలో ఏ మాత్రం చలనం లేదని తెలిపారు. ఈ అధికారి పేదలకు ఒక న్యాయం ధనవంతులకు మరొక న్యాయం చేస్తారని తెలిపారు. ఎమ్మెల్యేకి ఈ సమస్యల గురించి విన్నవించగా ఆయన వెంటనే స్పందించి విద్యుత్ అధికారులతో మాట్లాడారు. డివిజనల్ ఇంజినీర్ కరెంటును సరఫరాచేస్తామని అలాగే పేదలకు విద్యుత్ మీటర్లు ఇస్తామని తెలిపారు. కాలనీ వాసులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపి కార్యక్ర మాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాజీవ్‌కాలనీ ఉపసర్పంచు మసూద్, ఎంపిటిసి సభ్యురాలు రమీజాబి, సిపిఎం పార్టీ నాయకులు ప్రకాష్, బాబు, వలీ, శివ, మోహన్, లక్ష్మినారాయణ, అశ్విని, వెంకటేశ్వరమ్మ, ఆచారి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సమస్యను వివరిస్తున్న సిపిఎం నేతలు

కెనరా బ్యాంకు మాజీ మేనేజర్ జీవన్ కిషోర్ మృతికి నివాళులు

అనంతపురం, జులై 20 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరంలో కెనరాబ్యాంకు మేనేజర్‌గా పనిచేసి, పదవి విరమణ చేసి, స్థానిక శారదా నగర్‌లో నివాసముంటున్న, సాకే జీవన్ కిషోర్ మరణించారని తెలుపుటకు చింతిస్తున్నాము. సమీప గ్రామం రాఘవం పల్లెలో సాధారణ కుటుంబంలో పుట్టి, అంచెలంచెలుగా ఎదిగి, వివిధ హోదాల్లో, వివిధ ప్రాంతాల్లో పని చేసి, మేనేజర్‌గా పదవీ విరమణచేశారు. స్నేహశీలి, హాస్య చతురుడు, కృషి, పట్టుదలతో బ్యాంకులో మంచి స్థాయికి చేరుకున్నారు. వీరి శ్రీమతి గ్రామీణ బ్యాంకులో పని చేశారు. వీరికి ఇద్దరు కుమారులు అమెరికాలో ఉంటున్నారు. జీవన్‌కిషోర్ మర ణం వారి కుటుంబానికి, మిత్రులకు తీరని లోటు, వీరి మృతికి ఘనంగా నివాళులర్పిస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.

జీవన్ కిషోర్ (ఫైల్‌ఫొటో)

తెలుగుదేశం పార్టీతోఓనే రాయలసీమ అభివృద్ధి

- మిషన్ రాయలసీమ కరపత్రాలు అందజేత - తెలుగు యువత నగర అధ్యక్షుడు బొమ్మినేని శివ

అనంతపురం అర్బన్, జులై 20 ప్రభాతవార్త

.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే రాయలసీమ అభివృద్ధికి చేపట్టబోయే అంశాలను గుర్తించి పొందుపరిచిన మిషన్ రాయలసీమ డిక్లరేషన్ కరపత్రాలను గురువారం నగరంలోని జిల్లా కోర్టులో పలువురికి అందించి వివరిం చినట్లు తెలుగు యువత నగర అధ్య క్షుడు బొమ్మినేని శివ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్‌యాదవ్, రాష్ట్రప్రధాన కార్యదర్శి లింగారెడ్డి, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సుంకన్న, పార్లమెంట్ అధికార ప్రతినిధి పరుశురామ్, సాకే వెంకట్ రామయ్య, మేదర సాధికార కమిటీ సభ్యుడు తమ్మినేని రఘు, టిఎస్ఎస్ఎఫ్ అధ్యక్షుడు చంద్ర ఓబుల్‌రెడ్డి, రుద్రంపేట పంచాయతీ ప్రధాన కార్దదర్శి వడ్డే మురళీ, టిడిపి కుళ్లాయప్ప, తెలు గుదేశం పార్టీ కార్యదర్శి చెరుకు తోట పవన్, చీర్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

డిక్లరేషన్ పత్రాలను అందజేస్తున్న టీడీపీ నేతలు

పిఆర్‌టియు బుక్కరాయ సముద్రం నూతన కార్యవర్గం ఎన్నిక

అనంతపురం న్యూటౌన్, జులై 20 ప్రభాతవార్త

పిఆర్‌టియు బుక్కరాయ సముద్రం మండల శాఖ ఏర్పాటు పిఆర్‌టియు బుక్కరాయసముద్రం నూతన కార్యవర్గమును ఎన్నుకున్నట్లు జిల్లా పిఆర్‌టియు అధయక్షులు టి.పురుషోత్తంరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎన్.విష్ణు వర్ధన్‌రెడ్డి తెలిపారు. మండల అధ్యక్షులుగా కె.బాలకృష్ణనాయక్, ప్రధాన కార్యదర్శిగా డి.సుధాకర్‌రెడ్డి, ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా నాయకులు వై.చంద్రప్రసాద్‌రెడ్డి, బి.లక్ష్మిప్రసాద్‌రెడ్డి, లక్ష్మినారాయణ, ఆదనారాయణరెడ్డి, పి.జయప్రకాష్, ఎం.సరస్వతి, ఎన్.భారతి తదితరులు పాల్గొన్నారు.

పిఆర్‌టియు బుక్కరాయ సముద్రం నూతన కార్యవర్గం

మేక్ ఇన్ ఇండియా తొలి వ్యవసాయ రసాయన కంపెనీగా అవతరించిన బెస్ట్ ఆగ్రోలైఫ్ లిమిటెడ్

అనంతపురం కల్చరల్, జులై 20 ప్రభాతవార్త

పైరోక్సల్ఫోన్లు భారతదేశం గతంలో ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకునేది. కానీ ఇప్పుడు, భారత ప్రభుత్వం యొక్క మేక్ ఇన్ ఇండియాలో భాగంగా ఇది స్తానికంగా ఉత్పత్తి చేయబడుతుందని విమల్ కుమార్ చెప్పారు. భారతదేశంలో అగ్రశ్రేణి వ్యవసాయ ఇన్‌పుట్‌లు ఉత్పత్తి దారులలో ఒకటైన బెస్ట్ ఆగ్రోలైఫ్ లిమిటెడ్, పైరోక్సాసల్ఫోన్ 8 శాతం డబ్ల్యుజి, మరో మూడు కీలక సాంకేతికతలను దేశీయంగా ఉత్పత్తి చేసేందుకు రిజిస్ట్రేషన్ మంజూరు చేయబడిందని పేర్కొన్నారు. తమ 447వ సమావేశంలో, సెంట్రల్ ఇన్సెక్టిసైడ్స్ బోర్డు రిజిస్ట్రేషన్ కమిటీ సెక్షన్ 9(3) ఎఫ్ఐఎఫ్, ఫిట్ ప్రకారం దేశీయంగా పైరోక్సాసల్ఫోన్ 85 శాతం డబ్ల్యూజిని తయారు చేయడానికి బిఎఎల్ యొక్క పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థల్లో ఒకటైన సీడ్లింగ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు అనుమతి ఇచ్చిందన్నారు. మేము ఈ ఉత్పత్తిని జాతీయ, అంతర్జాతీయ మార్కెట్ల కోసం తయారు చేయాల నుకుంటున్నందున మేము ఇప్పటికే ఇతర దేశాలలో రిజిస్ట్రేషన్ దరఖాస్తులను సమర్పించామని బెస్ట్ ఆగ్రోలైఫ్ లిమిటెడ్ ఎండి విమర్‌కుమార్ అన్నారు.

ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతిని సన్మానించిన ఐసిడిఎస్ సిబ్బంది

శింగనమల, జులై 20 ప్రభాతవార్త

రాష్ట్ర శిశు సంక్షేమ జాయింట్ కమిటీ చైర్‌పర్సన్‌గా ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతిని నియమించిన సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శింగనమల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని సిడిపిఓ ఉమాశంకరమ్మ, సూపర్ వైజర్లు కలిసి ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి పూలబొకేను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతికి వారు శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతికి పూల బొకేను అందిస్తున్న ఐసిడిఎస్ సిబ్బంది

డాక్టర్ సాకే భారతికి ఆర్థిక సహాయం

అనంతపురం న్యూటౌన్, జులై 20 ప్రభాతహార్త

అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం నాగులగుడ్డం గ్రామానికి చెందిన డాక్టర్‌సాకే భారతి ఎంతో పేదరికంలో ఉన్న పట్టుదలతో పిహెచ్‌డి చేసి గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ పొందినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆమె భవిష్యత్‌లో మరింత ముందుకు పోవాలని, భారతి ఎంతో మందికి స్ఫూర్తి అని ఆకాంక్షిస్తూ గురువారం భారతికి విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న ఫోన్ పే ద్వారా 5వేల రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది.

జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు - ఎంపిడిఓ నిర్మలాకుమారి

శింగనమల, జులై 20 ప్రభాతవార్త

జగనన్న సురక్ష పథకం ద్వారా పేదలకు మరింత మెరుగైన సేవలు అందుతాయని, ఎంపిడిఓ నిర్మలాకుమారి తెలిపారు. గురు వారం మండల పరిధిలోని కల్లు మడి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసుకున్న వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ.. జగనన్న సురక్ష ద్వారా 11 రకాల సేవలు ప్రజలకు ఉచితంగా అందిం చడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు ఈశ్వరమ్మ, వైకాపా రైతు విభాగం జిల్లా అధ్యక్షులు ఎన్‌వి.నారాయణ, వైకాపా ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్‌నాయక్, జెఎసి కన్వీనర్ రమణ, మాజీ మండల కన్వీనర్ చెన్నకేశవులు, సచివాలయ సిబ్బంది, వైకాపా నాయకులు కొండా శ్రీకాంత్‌రెడ్డి, గ్రామ సర్పంచు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

లబ్దిదారులకు ధ్రువీకణ పత్రాలు అందజేస్తున్న దృశ్యం

సబ్‌సెంటర్ ను ఆకస్మిక తనిఖి చేసిన జిల్లావైద్యాధికారి

బుక్కరాయసముద్రం, జూలై 20 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండలం కొర్రపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిదిలోని రేకులకుంట ఉప ఆరోగ్యకేంద్రన్ని గురువారం జిల్లా వైద్యాధికారి యోగేంద్ర ఆకస్మికంగ తనిఖీచేశారు. ఈ తనిఖిలో బాగంగ ప్రజలకు అందుతున్న సేవలగురించి అడిగి తెలుసుకుంటు వాటికి సంబందిన రికార్డులను పరిశీలిం చారు. అనంతరం ఎంఎల్‌హెచ్‌పి చేయుచున్న టెలికన్‌సల్ స్టేషన్ కాల్స్‌ను పరిశీలించడం జరిగినది.ప్రతి రోజు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 10 నుండి 20 కాల్స్ చేయాలని ఆదేశాలను జారిచేయడం అయిందన్నారు. ఎంపీపీ సూల్క్‌కి వెళ్ళి మధ్యాన్నం భోజనం అనంతరం విద్యార్థులకు ఐరన్ మాత్రర్లు వేయడం జరిగింది.అక్కడే ఉన్న అంగన్‌వాడి సెంటరులో పిల్లలకు,గర్భవతులకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకుంటు ఐఎఫ్ఎ మాతర్ల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆయన వెంట డిఐఓ మహేంద్రనాథ్,కొర్రపాడు ప్రాథమిక ఆరో గ్యకేంద్రం వైద్యాధికారి శ్రీహర్ష, వైద్యసిబ్బంది తదితిరులు పాల్గొన్నారు.

వైద్యసిబ్బందితో మాట్లడుతున్న జిల్లావైద్యాధికారి యోగేంద్ర

ఘనంగా ఆలం నరసానాయుడు జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేస్తున్న దృశ్యం

అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

నార్పల రూరల్, జూలై 20 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తల నడుమ టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ద్విసభ్య కమిటీ సభ్య లు ఆలం నరసానాయుడు జన్మ దిన వేడుకలను ఘనంగా నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా నాయకులు ఆలం వెంకటనరసానాయుడు హాజరయ్యారు. టిడిపి నాయకులు, కార్యకర్తల నడుమ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలం నరసానాయుడు భవిష్యత్తులో ఉన్నతమైన పదువులు చేపట్టి ఆయురో గ్యాలతో సుఖసంతోషాలతో వుండాలని ఆకాం క్షించారు. 2024లో తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తుందని చంద్ర బాబునాయుడు ముఖ్యమంత్రి అవుతారన్నారు. వైసిపి ఎన్ని కుట్రలు పన్నినా ఈ సారి ప్రజలు తెలుగు దేశంపార్టీ వైపే మొగ్గు చూపుతారన్నారు. అనంతరం మండలంలోని శ్రీసత్య సాయి అనాథాశ్రమంలో చిన్నపిల్లలకు అన్నదానంతో పాటు ప్రభుత్వాసు పత్రిలో రోగులకు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలం అభిమానులు, మండల టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాకే భారతిని సన్మానించిన బండారు శ్రావణిశ్రీ

శింగనమల, జులై 20 ప్రభాతవార్త

రసాయన శాస్త్రంలో పిహెచ్‌డి చేసి రాష్ట్ర గవర్నర్ చేతులు మీదుగా డాక్టరేట్ అందుకున్న సాకే భారతిని టిడిపి నియో జక వర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ ఘనంగా సన్మానించారు. గురువారం మండల పరిధిలోని నాగల గుడ్డం గ్రామంలోని సాకే భారతి ఇంటికి స్వయంగా వెళ్లి వారి కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపి సాకే భారతిని సన్మానించారు. అనంతరం ఆమెకు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు టీడీపీ మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, సీనియర్ నాయకులు లాయర్ ఈశ్వర్‌రెడ్డి, మాజీ మండల కన్వీనర్ చితంబర దొర, పెరవలి చిదానందనాయుడు, రహంతుల్లా, జిసి బాబు, బోయ సత్యనారాయణ, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందిస్తున్న బండారు శ్రావణిశ్రీ

సాకే భారతికి అభినందనలు తెలిపిన హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం

శింగనమల, జులై 20 ప్రభాతవార్త

రసాయన శాస్త్రంలో పిహెచ్‌డి చేసి రాష్ట్ర గవర్నర్ చేతులు మీదుగా డాక్టరేట్ అందుకున్న భారతిని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం ఘనంగా సన్మా నించారు. గురువారం మండల పరిధిలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం నాగల గుడ్డం గ్రామానికి వెళ్లి సాకే భారతిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మట్టిలో మాణిక్యం సాకే భారతి అని అభినందించారు. 20వేలు ఆర్థిక సాయం అందించారు. భారతి ఒక గ్రామానికేకాదు రాష్ట్రానికి, దేశానికి ఆదర్శవ న్నారు. నేటి యువత భారతిని ఆదర్శంగా తీసు కోవాలని సూచించారు. కార్యక్రమంలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం తరుపున రామసుబ్బారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, శంకర్‌నారాయణలు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందిస్తున్న హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం

ఎంపిసి గ్రూపులో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

- కెజిబివి ప్రిన్సిపాల్ గీతారాణి

శింగనమల, జులై 20 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శింగనమల కెజిబివిలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపిసి గ్రూపులో ప్రవేశానికి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కెజిబివి ప్రిన్సిపాల్ గీతారాణి తెలిపారు. గురువారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ 10వ తరగతి పాసైన విద్యార్థులు ఎంపిసి గ్రూపులో చేరదలచిన వారు శింగనమల కెజిబివిలో సంప్రదించాలని ఆమె తెలిపారు.

కెజిబివి ప్రిన్సిపాల్ గీతారాణి

బిసి హాస్టల్ వార్డెన్ ఆనంద్‌కు ఆర్టికల్ ఆఫ్ చార్జెస్ ప్రేమ్

వార్త ప్రభావం

అనంతపురం న్యూటౌన్, జులై 20 ప్రభాతవార్త

అనంతపురంలో రామ్‌నగర్‌లో ఉన్న బిసి భాయ్స్ కాలేజ్ హాస్టల్ వార్డెన్ ఆనంద్ జూన్ 1 హాస్టల్ ఓపెన్ చేయకుండానే ఓపెన్ చేసినట్లు ఆ నెల 3 నుంచి 11వ తేది వరకు, జులై 1, 2 తేదీల్లోకూడా విద్యార్థులకు ఆన్‌లైన్ అటెండెన్స్ వేయడం జరిగింది. దీనిపైన ఓ విద్యార్థి సంగం స్పందనలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరిగింది. అలాగే వార్త దినపత్రికలో కూడా ప్రచురితం అయ్యింది. దీనిపైన బిసి వెల్ఫేర్ అధికారులు విచారణ చేసి నివేదికను కలెక్టర్‌కు అందజేయడం జరిగింది. ఆ నివేదికను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించి వార్డెన్‌పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిడిని ఆదేశించి ంది. కలెక్టర్ ఆదేశాల మేరకు ఆ వార్డెన్‌కు ఆర్టికల్ ఆఫ్‌చార్జెస్ ప్రేమ్ చేశా మని, ఆ వార్డెన్ ఇచ్చే సమాధానాన్ని బట్టి తదుపరి చర్యలు తీసుకుం టామని, ఇందులో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని, హాస్టల్‌లో అక్రమాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా సరే తప్పకుండా కఠిన చర్యలు తీసుకుంటామని డిడి కుష్బూ కొఠారి గురువారం వార్తకు తెలిపారు.

డిగ్రీ మూడవ సెమిస్టర్‌లో 42.93 శాతం ఉత్తీర్ణత

- ప్రతి సంవత్సరం తగ్గుతున్న పాస్ శాతం

ఎస్కేయూ,జూలై 20,ప్రభాతవార్త: శ్రీకృష్ణదేవరాయ యూనివర్శిటీ అనుబంధ డిగ్రీ కళాశాలల మూడవ సెమిస్టర్ ఫలితాలను ఎస్కేయూ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ రామకృష్ణారెడ్డి గురువారం ప్రకటించారు.డిగ్రీ మూడవ సెమిస్టర్‌లో 12590 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 5405 మంది విద్యార్థులు మాత్ర మే ఉత్తీర్ణత సాధించారు.ఉత్తీర్ణత శాతం 42.93గా ఉంది. ఫలాతాలను వీసీ తో పాటు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మయ్య,పరీక్షల విభాగం డైరెక్టర్ జివి రమణ,ప్రొఫెసర్ రాంగోపాల్,ప్రొఫెసర్ మురళీధర్ రావు,డాక్టర్ కృష్ణుడు,డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీరామ్ నాయక్,అసిస్టెంట్ రిజిస్ట్రర్ చంద్రాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఏటా తగ్గుతున్న ఉత్తీర్ణత శాతం : డిగ్రీ సెమిస్టర్ పరీక్షలలో ఉత్తీర్ణత శాతం ప్రతి ఏటా తగ్గుతుంది.అందుకు తగ్గ చర్యలు తీసుకోవడంలో యూనివర్సీటీ యంత్రాంగం విఫలమవుతోందని విమర్శలు వినిపిస్తున్నాయి.డిగ్రీ కళాశాలలో అరకోర బోధన,సౌకర్యలు లేకపోవడం,తదితర కారణాలుగా చెప్పదచ్చు.వీటిని పరిశీలించవలసిన యూనివర్సిటీ యంత్రాంగం సరైన చర్యలు తీసుకోకపోవడంతో ఉత్తీర్ణత శాతం తగ్గిపోతుంది అనే వాదనలు వినిపిస్తున్నాయి.

ఫలితాలను విడుదల చేస్తున్న దృశ్యం

మాజీ సైనికులు స్వయం ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోండి

- మాజీ సైనికుల సంక్షేమ అధికారి శ్రీనివాసులు

అనంతపురం సిటీ, జులై 20 ప్రభాతవార్త

మాజీ సైనికులు స్వయం ఉపాధి అవకాశాన్ని సద్వినియో గం చేసుకోవాలని మాజీ సైనిక స

రానా దగ్గుబాటి 'హిరణ్యకశ్యప'

హీరో రానా దగ్గుబాటి శాండియాగోలో జరుగుతున్న కామిక్ కాన్ ఈవెంట్ వేదికగా తన కొత్త చిత్రం 'హిరణ్యకశ్యప'ని అనౌన్స్ చేశారు.తన సొంత నిర్మాణ సంస్థ స్పిరిట్ మీడియా పతాకంపై ఈ చిత్రాన్ని అంతర్జాతీయ స్థాయిలో రూపొందించనున్నారు. ఇందులో రాక్షసరాజు హిరణ్యకశిపునిగా రానా టైటిల్ రోల్ పోషించనున్నారు.. మాటల మాంత్రికుడు, అగ్రదర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్

రచనలో ఈచిత్రంలో రూపొందనుంది.. ఈప్రాజెక్టు గురించి త్రివిక్రమ్ మాట్లాడారు. ఈ టైమ్‌లెస్ లెజెండ్స్ కథను ప్రేక్షకులతో పంచుకోవటం గౌరవంగా ఉందన్నారు.. ఈ అద్భుతమైన కథనాన్ని రూపొందించే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని, ఈ ఎక్సయిట్‌మెంట్‌ని బిగ్‌స్క్రీన్‌పైకి తీసుకురావటం కోసం మేం ఆసక్తిగా ఎదురుచూస్తున్నామని అన్నారు.

కిరణ్ అబ్బవరం 'రూల్స్ రంజన్' పాట

కిరణ్ అబ్బవరం, నేహాశెట్టి జంటగా రత్నం కృష్ణ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం రూల్స్ రంజన్.. సు ప్రసిద్ధ నిర్మాత ఎఎం రత్నం సమర్పణలో స్టార్ లైట్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై దివ్యాంగ్ లవానియా, మురళి కృష్ణ వేమూరి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. రింకు కుక్రెజ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అమ్రిష్ గణేష్ సంగీతం అందిస్తున్నారు. అతి కొద్ది కాలంలోనే యువతకు

ఎంతగానో చేరువైన హీరో,హీరోయిన్లు కిరణ్ అబ్బవరం, నేహాశెట్టి కలయికలో వస్తున్న సినిమా కావటంతో ఈచిత్రంపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఏర్పడ్డాయి.. తాజాగా ఈచిత్రం నుంచి రెండో పాటను విడుదలచేశారు.సమ్మోహనుడా... లిరికల్ వీడియోను యూనిట్ గురువారం ఉదయం విడుదలచేసింది.. హీరో, హీరోయిన్లపై చిత్రీకరించిన శృంగార గీతమిది... కిరణ్ అబ్బవరం, నేహాశెట్టి మధ్య కెమిస్ట్రీ చక్కగా ఉంది.. ఒకరిపై ఒకరు మోహాన్ని తెలియజేస్తూ నిప్పు, నీరు నేపథ్యంలో పాటను చిత్రీకరించిన తీరు ఆకట్టుకుంది.. సంగీతం చాలా బాగాఉంది.. ఈ పాట విడుదల సందర్భంగా చిత్ర దర్శకుడు రత్నం కృష్ణ మాట్లాడారు. హైదరాబాద్‌లో వేసిన నాలుగు ప్రత్యేక సెట్స్‌లో ఈపాటను చిత్రీకరించినట్టు తెలిపారు. ముంబై, రష్యాకు చెందిన డ్యాన్సర్లు కన్పిస్తారని తెలిపారు. శిరీష్ అనే కొత్త కొరియోగ్రాఫర్ ఈచిత్రంతో ఇండస్ట్రీకి పరిచయం అవుతున్నాడని అన్నారు.. వినోదమే ప్రధానంగా ఈచిత్రం ఉంటుందని తెలిపారు.

న్యూ ఫొటో షూట్
మాళవిక మోహనన్

ఆధ్యాత్మిక ధ్యానంలో..

టాలీవుడ్ బ్యూటీ సమంత రూత్ ప్రభు.. దశాబ్దానికి పైగా దక్షిణాది అభిమానులను అలరిస్తున్నారు.. శాకుంతలం సినిమా జరుగుతుండగా ఆమె కొంత అనారోగ్యానికి లోనయ్యారు.. ఆరోగ్యం ఒకింత సహకరించకపోయినా ఆమె షూటింగ్‌ను త్వరగా పూర్తిచేశారు.. ఆరోగ్యం కుదుట పడటంతో ఆ తర్వాత ఖుషీ, సిటాడెల్ మూవీస్ షూటింగ్ పూర్తిచేశారు..ఆ తర్వాత ఏడాది కాలం పాటు బ్రేక్ తీసుకుంటున్నట్టు ఆమె ప్రకటించారు. అయితే బ్రేక్ సమయంలో ఎక్కువగా ఆధ్యాత్మికం వైపు అడుగులు వేశారు.ఇపుడు ఆలయాల చుట్టూ తిరుగుతున్నారు. చెన్నైలోని పలు ఆలయాలను సందర్శించి ఫొటోలు ఇపుడు బయటకు వచ్చాయి.. తాజాగా కోయంబత్తూరులో ఈషా షొండేన్‌లో పాల్గొన్నారు. ఆధ్యాత్మిక గురువు జగ్గీవాసుదేవ్ నేతృతంలో ఆశ్రయంలో అనేక మందిరితో కలిసి ధ్యాన్యంలో పాల్గొన్నారు.. ఆ ధ్యానానికి సంబంధించిన ఫొటోను ఆమె అభిమానులకు షేర్‌చేశారు. ప్రశాంతత కోసం అక్కడకు ఆమె ఎక్కువుగా వెళ్తున్నట్టు తెలిసింది.

'హరోం హర' ఉడిపి షెడ్యూల్ కంప్లీట్

హీరో సుధీర్‌బాబు పాన్ ఇండియా చిత్రం హరోం హర.. సెహరి ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వంలో ఎస్ఎస్‌సి (శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్) బ్యానర్‌పై సుమంత్ జి.నాయుడు నిర్మిస్తున్నారు. సుధీర్‌బాబు బర్త్‌డే కానుకగా విడుదలైన హరోం హర ఫస్ట్ ట్రిగ్గర్ గ్లింప్స్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా ఈచిత్రం యూనిట్ ఉడిపిలోని కీలక షెడ్యూల్‌ను పూర్తిచేసింది.. షెడ్యూల్ అనంతరం హీరో సుధీర్‌బాబు శ్రీకుక్కే సుబ్రహ్మణయ ఆలయాన్ని దర్శించుకున్న ఫొటోను అభిమానులతో పంచుకున్నారు. ప్రముఖ సాంకేతిక నిపుణులు ఈచిత్రానికి పనిచేస్తున్నారు.. చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు.. ఈ ఏడాది డిసెంబర్22న తెలుగు,తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

గోపీచంద్ 'భీమా' కీలక సన్నివేశాల చిత్రీకరణ

మాచోస్టార్ గోపీచంద్, ప్రముఖ కన్నడ దర్శకుడు ఎ.హర్ష దర్శకత్వంలో చేస్తన్న యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ భీమా... సక్సెస్‌ఫుల్ బ్యానర్ శ్రీసత్యసాయి ఆర్ట్స్ ప్రొడక్షన్ నెం14గా నిర్మాత కెకె రాధామోహన్ ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈచిత్రం ఫస్ట్‌లుక్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా యూని ట్ ఈచిత్రానికి సంబం ధించిన కొన్ని కీలక యా క్షన్ సన్నివేశాల

చిత్రీకరణ పూర్తిచేసింది.. కాకినాడ, రాజానగర్, అద్దరిపేట బీచ్ పరిసరప్రాంతాల్లో కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరించారు.కన్నడలో పలు బ్లాక్‌బస్టర్‌లను అందించిన హర్ష ఈ భారీ బడ్జెట్ చిత్రంతో టాలీవుడ్‌లోని ఎంట్రీ ఇస్తున్నారు. కుటుంబ భావోద్వేగాలు, ఇతర అంశాలతో కూడిన భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా భీమా చిత్రం రాబోతోంది..

'హిడింబ' కొత్త అనుభూతి నిస్తుంది

యంగ్ హీరో అశ్విన్‌బాబు హీరోగా అనిల్ కన్నెగంటి దర్శకత్వంలో శ్రీ విష్ణేష్ కార్తీక్ సినిమాస్ బ్యానర్‌పై గంగపట్నం శ్రీధర్ నిర్మించిన హై ఎనర్జిటిక్ యాక్షన్ థ్రిల్లర్ 'హిడింబ'.. నందితా శ్వేత హీరోయిన్‌గా నటిస్తోంది. ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్ అనిల్‌సుంకర ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారు.. ఈచిత్రం థియేట్రికల్ ట్రైలర్, పాటలకు మంచి స్పందన వచ్చింది.. ఈనెల20న విడుదలైన ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా హిట్‌టాక్ అందుకుంది.. ఈ నేపథ్యంలో హీరో అశ్విన్‌బాబు మీడియాతో మాట్లాడారు..

ఈ సినిమాకు 'హిడింబ' అనే పేరు పెట్టటానికి కారణం?

వాస్తవానికైతే ఈ కథకు రాక్షసుడు అనే టైటిల్ కావాలి.. కానీ ఈ పేరుతోసినిమాలు వచ్చాయి.. ఆస్థానంలోమరోపేరు కోసం అన్వేషించినపుడు హిడింబ అనే పేరు అయితే బావుంటుందని భావించాం.. దీని అర్థం కూడ రాక్షసుడు అనే అర్థానికి దగ్గరగా ఉంటుంది. దీనికి చారిత్రక నేపథ్యం కూడ ఉంది. సినిమాలో ప్రేక్షకలను యంగేజ్ చేస్తుంది.. ప్రేమియర్స్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది.. చూసిన అందరూ బాగుందని మెచ్చుకుంటున్నారు.

దర్శకుడు అనిల్ ఈ కథతో ఎపుడు సంప్రదించారు?

కరోనా ఫస్ట్ లాక్‌డౌన్ తర్వాత కాల్‌లోనే ఈ కథను చెప్పారు. చాలా నచ్చింది. అయితే అప్పటికే మా నిర్మాత శ్రీధర్‌గారితో ఒక స్పోర్ట్స్‌సబ్జెక్టు అనుకున్నాం. కానీ కరోనా కారణంగా స్టేడియమ్స్, పర్మిషన్స్, ఫారిన్ లొకేషన్స్ కుదురుతాయో లేదా? అనే సందేహం ఉండేది... అందరం ఒకే అభిప్రాయానికి వచ్చి హిడింబ కథచేయాలని నిర్ణయించుకున్నా.

ఈ సినిమా చేసే క్రమంలో ఎలాంటి సవాళ్లు ఎదురయ్యాయి?

ముందుగా ఈసినిమా నిర్మాత గంగపట్నం శ్రీధర్‌గారి గురించి చెప్పాలి.. హీరోకి చాలా ప్రాధాన్యత ఇచ్చే నిర్మాత ఆయన. ఆయన గతంలో చేసిన కొన్ని సినిమాలు నిరాశపరిచాయి.. కచ్చితంగా ఈ సినిమాతో ఆయనకు విజయం దక్కిందనే చెప్పాలి.. ఈసినిమాను అత్యున్నతంగా నిర్మించారు.. ఓంకార్ అన్నయ్య ఏది చేసినా కొత్తగా చెయ్..అని చెబుతుంటారు. ఈ రెండు దృష్టిలోపెట్టుకుని ఈసినిమా చేశా.. అందుకే ఈసినిమా పూర్తయ్యేదాకా మరో సినిమా ఒప్పుకోలేదు.

మీరు ఎంచుకున్న కథల గురించి అన్నయ్యకు చెబుతారా?

కచ్చితంగా నేను విన్న కథల్లో నాకు నచ్చిన కథలను అనయ్యకు చెబుతాను.. హిడింబ కథను కూడ విన్నారు.. ఆయనకి చాలా నచ్చింది

అనిల్ సుంకర సపోర్ట్ ఎంతవరకు ఉంది?

వ్యక్తిగా అనిల్ సుంకరగారి గురించి ఒక మాట చెప్పాలి.. సినిమా పట్ల ఆయనకు ఉన్న అంకితభావం అద్భుతం...రాజీపడకుండా రిలాక్స్ అవ్వకుండా పనిచేస్తుంటారు.. అనిల్‌సుంకర గారి లాంటి ప్రొడ్యూసర్ తెలుగు ఇండస్ట్రీలో ఉండటం అదృష్టంగా భావిస్తున్నాను. చాలా నిజాయితీగల నిర్మాత..

కొత్తగా చేయబోయే సినిమాలు?

మెడికల్ మాఫియా థ్రిల్లర్ నేపథ్యంలో సినిమా ఉంటుంది. అలాగే ఒక స్పోర్ట్స్ డ్రామా కూడ ఉంది.

హిట్ అవుతుందని ట్రైలర్‌ను చూసినపుడే అనుకున్నా: విశ్వక్‌సేన్

చైతన్యరావ్, లావణ్య జంటగా నటించిన అన్నపూర్ణ ఫొటోస్టూడియో ప్రీరిలీజ్ ఈవెంట్‌లో మాస్‌కాదాస్ విశ్వక్‌సేన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. నిర్మాత రాజ్ కందుకూరి ,సింగర్ రఘు కుంచె, రచయిత లక్ష్మీభూపాల కార్యక్రమంలో పాల్గొని టీంకు విషెస్ తెలిపారు. బిగ్‌బెన్ సినిమాస్ పతాకంపై యష్‌రంగినేని నిర్మించారు. ఈచిత్రానికి చెందు ముద్దు దర్శకత్వం వహించారు. ఈచిత్రం ఈనెల 21న విడుదల కానుంది.. ఈ సందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌లో విశ్వక్‌సేన్ మాట్లాడారు.. ఏసినిమాను చిన్న సినిమా అనొద్దని అన్నారు.కొత్త వాళ్ల సినిమా అని పిలవండి అని పేర్కొన్నారు.

తాను రావటం వల్ల సినిమాకు మంచి జరిగిగే తప్పకుండా ప్రమోషన్‌కు వస్తానని అన్నారు.అది నాకు ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. అన్నపూర్ణ ఫొటో స్టూడియో ట్రైలర్ నచ్చిందని తెలిపారు. ఈసినిమా మీరు ఆశించిన సక్సెస్ అందుకుంటుందని చెప్పారు. హీరో చైతన్య ఇపుడు మంచి సినిమాలు చేస్తున్నాడని, తరుణ్‌భాస్కర్ కీలాకోఆలో నటిస్తున్నాడని అన్నారు. దర్శకుడు చెందు టాలెంటెడ్ పర్సన్ అన్నారు. ఒక ఫ్యామిలీలా ఈసినిమా కోసం అంతా కష్టపడ్డారని అన్నారు. వీరందిరకీ మంచి సక్సెస్ రావాలనికోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో సినిమాటో గ్రాఫర్ పంకజ్, నటి ఉత్తర, నటుడు వైవా రాఘవ, నటుడు లలిత్ ఆదిత్య, గాయకుడు, నటుడు రఘు కుంచె, రచయిత లక్ష్మీ భూపాల, హీరోయిన్ లావణ్య, నిర్మాత రాజ్ కందుకూరి, హీరో చైతన్యరావ్, దర్శకుడు చెందు ముద్దు, దర్శకుడు,రైటర్ కృష్ణచైతన్య, నిర్మాత యష్ రంగినేని తదితరులు మాట్లాడారు.

విశ్వక్‌సేన్ మూవీ తొలిషెడ్యూల్ కంప్లీట్

యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో విశ్వక్‌సేన్ ప్రస్తుతం నూతన దర్శకుడు రవితేజ ముళ్లపూడి దర్శకత్వంలో తన కొత్త చిత్రాన్ని చేస్తున్నారు. ప్రముఖ నిర్మాత రామ్ తాళ్లూరి ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై భారీస్థాయిలో ఈచిత్రాన్ని నిర్మిసుతన్నారు. ఈచిత్రంలో విశ్వక్‌సేన్‌కు జోడీగా మీనాక్షి చౌదరి నటిస్తోంది.. తాజాగా ఈచిత్రం మొదటి షెడ్యూల్‌ను కంప్లీట్ చేశారు. చిత్ర ప్రధాన తారాగణం అంతా ఈ షెడ్యూల్‌లో పాల్గొన్నారు. త్వరలో తదుపరిషెడ్యూల్‌ను యూనిట్ ప్రారంభించనుంది.. మరికొద్ది రోజుల్లో టైటిల్, ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఈచిత్రం ఫస్ట్‌సింగిల్ లిరికల్ వీడియో కూడ త్వరలో రిలీజ్ కానుంది.. ఈచిత్రాన్ని జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్నారు.. ఫన్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈచిత్రానికి ప్రముఖ సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు.